RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 27 సోమవారం సంపుటి : 29 సంచిక : 24


2లో

## ఎన్ ఎస్ కళాశాలలో అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

# మేము బాధ్యతలు నిర్వహించలేం మహాప్రభో..!



- అల్లాడుతున్న ఉద్యోగులు
- కరవమంటే కప్పకు కోపం. విడవమంటే పాముకు కోపం
- ఇటువంటి పద్ధతి మేము ఏనాడు చూడలేదని వాపోతున్న ఉద్యోగులు
- మితిమీరుతున్న చోటా నాయకుల జోక్యం
- రెండు ప్రభుత్వాల నడుమ నలుగుతున్న ఉద్యోగులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 26):

నియోజకవర్గంలో ఉద్యోగులు దినదిన గండం రీతిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారి విధులకు ఆటంకం కలిగిస్తూ కొందరు నాయకులు మేము చెప్పిన వారికే పనులు చేయాలని, ఇతరులకు చేయవద్దని, అలా చేస్తే మీకు బదిలీలు తప్పవని హెచ్చరిస్తున్నారు.న్యాయబద్ధంగా అర్హులకు న్యాయం చేకూర్చాలని, మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతాయి అంటున్నారు. దీంతో నియోజకవర్గంలోని అధికారులు మేము ఇక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించలేం మహాప్రభో.. ఇటువంటి పరిస్థితులు పగవాళ్లకు కూడా వద్దంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయి.అందులో స్థానికంగా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా మరొక ప్రభుత్వం సైతం నడుస్తుంది.. అర్హులకు మాత్రమే న్యాయం చేయాలని కేవలం అర్హులను మాత్రమే ఆదరించాలంటూ కేవలం ఉచితంగానే వారి సమస్యలు పరిష్కారాన్ని సఫలీకృతం చేస్తున్నారు. నియోజకవర్గంలో పరిస్థితులు ఈ రీతిన ఉండడంతో ఉన్నత విద్యను అభ్యసించి అనేక కష్టనష్టాలను పడి బాధ్యతలు నిర్వహిస్తున్న తమకు ఇటువంటి తలనొప్పులు ఏమిటంటూ నియోజకవర్గంలోని కొందరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 23,25 సంవత్సరాల పాటు విద్యనభ్యసించి పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొంది నేడు నాయకులమని చెప్పుకుంటున్న కొందరు నిత్యం కార్యాలయాలు హాజరు కావడం, దర్జాగా కాలి మీద కాలు వేసుకుని కూర్చోవడం, తమ విధులకు ఆటంకం కలిగించడం, తాము చెప్పిన వారికి మాత్రమే పనులు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయడం,ఇదెక్కడి పద్ధతి అంటూ వారు విమర్శిస్తున్నారు.ఈ నియోజకవర్గంలో మా పరిస్థితి ఎలా ఉందంటే గతంలో సైతం ఉపాధ్యాయుల వద్ద విద్యను అభ్యసించాము. నాడు ఉపాధ్యాయులు న్యాయబద్ధంగా విధులు నిర్వహించాలని జ్ఞానం పెంపొందించడానికి విద్యను బోధిస్తే ప్రస్తుతం అందుకు విరుద్ధంగా కొందరు తమకు అనుకూలమైన వారికి మాత్రమే పనులు చేయాలని 2లో

## బోడపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన కందుల రామిరెడ్డి




అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 26): మండలంలోని బోడపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ముందుగా ప్రధానోపాధ్యాయులు సురేఖ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు తో కలిసి గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో భారత్ మాతాకీ జై, స్వాతంత్ర సమరయోధులకు 2లో

## రాజ్యాంగ విరుద్ధంగా జెండా వందనం..!

- గణతంత్ర దినోత్సవము నాడు కనిపించని ఎంఈఓ సుజాత





అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 26): మండల కేంద్రం తర్లుపాడు విద్యాశాఖ కార్యాలయం లో వెలుగు క్రాంతి కార్యాలయం లో రాజ్యాంగ విరుద్ధంగా జెండా వందనం జరిగింది. దగ్గర ఉండి ఎంఈఓ 2 అచ్యుత సుబ్బారావు, ఏ పి యం రమేష్, తర్లుపాడు ఎంపీపీ చేత జెండా వందనం నిర్వహించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం తరువాత దేశం బ్రిటిష్ ఆధిపత్యం నుండి విముక్తి పొందింది. ఈ రోజు వరకు, దేశంలో భారతీయ పౌరుల హక్కులను పరిరక్షించడానికి, దేశ పరిపాలనను నిర్వహించడానికి స్వతంత్ర రాజ్యాంగం లేదు.దేశం కోసం శాశ్వత, స్వతంత్ర 2లో

## ఎన్ ఎస్ కళాశాలలో అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 26): ఎన్ ఎస్ అగ్రికల్చర్, హార్టికల్చర్,లా కళాశాలలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి, కళాశాల ఏవో బ్రహ్మ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత పౌరులుగా ఈ దేశానికి ఎంతో ఉపయోగపడే వారిగా ఉండాలని మన యొక్క రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే విధంగా చట్టాలను గౌరవించడం, రాజ్యాంగాన్ని అనుసరించడం లో భారతీయ పౌరులుగా ఎంతో ప్రాధాన్యమైన విషయమని దాని అనుసరించడం ద్వారా మనం సంతోషంగా ఉండటమే కాకుండా మన తోటి వారు కూడా సంతోషంగా ఉండే విధంగా చేయగలుగుతామని తెలిపారు.దేశ అభివృద్ధి కోసం తమ వంతు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవనం సాగించడానికి మన రాజ్యాంగం ప్రతి మతాన్ని ప్రతి వ్యక్తిని గౌరవించే విధంగా రూపొందించబడిందని ఆ స్ఫూర్తిని కొనసాగించుకుంటు భిన్నత్వంలో ఏకత్వం కలిగి భవిష్యత్తులో దేశాభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని బాధ్యత కలిగి ప్రతి విద్యార్థి తన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని భవిష్యత్తులో దేశ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గదర్శకం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## బోడపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మొదటి పేజి తరువాయి

జై అంటూ నినాదాలు చేసుకుంటూ గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుల రామిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులు విద్యార్థుల కోసం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసులుసోదరుడు, కుటుంబం తనకు చిన్ననాటి నుండి అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసులు విద్యార్థి దశ నుండి దేశభక్తి పట్ల ఆసక్తిని కనబరచేవారనితెలియజేశారు. విద్యార్థులకు ఉచితంగా విద్యలో మంచి మెలకువలను నేర్పిస్తూ ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచాడని తెలిపారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా,సోదరుడు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఉపాధ్యాయుడు శ్రీనివాసులు వద్ద ఉన్న విద్యార్థుల ప్రతిభను చూసి ఆశ్చర్య పోయారని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారిలో మంచి ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు చేస్తున్న కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి కొరకు తాను అన్ని విధాల సహకరిస్తానని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉప్పల రంగనాయకులు,ఉపాధ్యాయులు హనుమంతరావు,హనుమంతు, టిడిపి నాయకులు గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, చైతన్య రెడ్డి, షఫీ,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## మేము బాధ్యతలు నిర్వహించలేం మహాప్రభో..!

మొదటి పేజి తరువాయి

ఇతరులకు పనులు చేస్తే మీకు ఇబ్బందులు తప్పవని 60 సంవత్సరాల పాటు ఉద్యోగం లో ఉండవలసిన తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. ఒక వర్గం వారు ఇలా తమ విధులకు ఆటంకం కలిగిస్తుంటే అధికారికంగా మరొక వర్గం సక్రమంగా మీరు బాధ్యతలను నిర్వహించాలని దేహి అంటూ ఈ కార్యాలయాలకు హాజరైన వారికి న్యాయం చేకూర్చాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతాయని ఆ వర్గానికి చెందిన మరికొందరు నాయకులు అంటున్నారు. ఈ క్రమంలోని నియోజకవర్గంలో మరొక పద్ధతి నెలకొని ఉంది. పార్టీలు వేరైనా సమస్యల కోసం కార్యాలయాలకు హాజరైన ప్రతి ఒక్క సభ్యునికి న్యాయం చేకూర్చే బాధ్యత అధికారం పైననే ఉందని అధికారి అనేవాడు బాధితుల సమస్యలను పరిష్కరిస్తే వారి జీవితాంతం సమస్యలను పరిష్కరించిన అధికారి ఫోటోలు తమ గుండెలలో ఉంచుకొని పూజలు చేస్తారని అలా కాక వారు చెప్పారు వీరు చెప్పారు ఆ పార్టీలు ఈ పార్టీలు అంటూ బాధ్యతలను నిర్వహిస్తే పార్టీలు శాశ్వతం కాదని ఉద్యోగులే శాశ్వతమని ముఖ్యంగా ప్రజల మన్ననలను పొందే అవకాశం ఇప్పుడే ఉంటుందని సక్రమంగా తమ ఉద్యోగ బాధ్యతలను వారు నిర్వహించాలని వారు అంటున్నారు. మొత్తం మీద ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మూడుముక్కలాట జరుగుతూనే ఉంది ఆసు కోసం ఒక వర్గం ప్రయత్నిస్తుంటే వాసు అంటే ప్రథమ స్థానంలో ఉంటుంది.... అంటే దాని ద్వారా ఉపయోగం... అది ఉంటేనే పనులని కొందరు అంటుంటే మాకు న్యాయం చేకూర్చిన తర్వాతనే పనులు చేయాలని కొందరు ఆదేశాలు జారీ చేస్తుంటే మరికొందరు మాత్రం 60 సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించవలసిన అధికారులు మీ బాధ్యతలను గుర్తు చేసుకుని అధికార విపక్ష పార్టీలతో సంబంధం లేకుండా సమస్యలపై వచ్చిన ప్రతి బాధ్యతగా న్యాయం చేకూర్చాలని వారు అంటుంటే మరొక వర్గం మాత్రం నీకు నాయకత్వం నాయకులతో పనిలేదు మీకు కావాల్సింది సమస్యలు, సమస్యలు పరిష్కారం చేశామా లేదా అన్న రీతిలో బాధ్యతలు నిర్వహించాలని ఇటువంటి దారుణ పరిస్థితి ఏనాడూ చూడలేదని ప్రభుత్వ ఉద్యోగి అనేవాడు ప్రజలకు మేలు చేకూర్చే విధంగా బాధ్యతలు నిర్వహించాలని అలాకాక రెండు మూడు ఏళ్లకు వచ్చే నాయకు లతో అంట కాగితే బాధలను అనుభవించిన ప్రతి బాధితుడు నాయకులు కచ్చితంగా వారి మదిలో ఉంటారు మొత్తం మీద నియోజకవర్గంలో మూడు ముక్కలాట మాత్రం సర్వసాధారణమైంది. నేను నచ్చిన వారితో పనులు చేయాలని ఒకరు న్యాయబద్ధంగా పనులను నిర్వహించాలని మరొకరు గ్రూపులతో పని లేకుండా అర్హులకు న్యాయం చేకూర్చాలని మరొకరు ఇది ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిస్థితి. జాగ్రత్త పడతారా లేక ప్రస్తుతం నడుస్తుందని జాగో అంటారా వేచి చూడాలి.

## రాజ్యాంగ విరుద్ధంగా జెండా వందనం..!

మొదటి పేజి తరువాయి

రాజ్యాంగాన్ని రూపొందించడానికి ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. 1949 నవంబర్ 26 న రాజ్యాంగ నిర్మాణం జరుగగా జనవరి 26 1950 న ఆమోదించబడింది. ఆనాటి నుండి దేశంలో గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండా ఎగురవేస్తారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయిలో మండల అధికారులు, పంచాయితీ స్థాయిలో పంచాయితీ అధికారులు ఎగర వేయటం ఆనవాయితీ అయితే ఇందుకు భిన్నంగా తర్లుపాడు విద్యాశాఖ కార్యాలయం లో, వెలుగు క్రాంతి కార్యాలయం లోతర్లుపాడు ఎంపీపీ చేత జెండా వందనం చేయించారు. కాగా తర్లుపాడు విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత గణతంత్ర దినోత్సవం నాడు జెండా వందనం కు కూడా రాకపోవడం చర్చనీయాంశమైంది.




అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వివేకానంద విద్యాపీఠం లో రామాయణం పై పోటీ పరీక్షలు

**- విజేతలకు బహుమతులు అందజేసిన విశ్వహిందూ పరిషత్**




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 26): రామాయణ, మహా భారతాలపై అవగాహనను పెంచేందుకు ఇతిహాసాలపై పోటీ పరీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి శెట్టి వీరారావు తెలిపారు. స్థానిక శ్రీ వివేకానంద విద్యాపీఠం లో అయోధ్య రామయ్య ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా దుర్గా వాహిని అధ్యక్షురాలు గోళ్ళ అపర్ణ సహకారంతో ఆదివారం జిల్లా స్థాయిలో రామాయణం పోటీ పరీక్షలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులతో పాటు పరీక్షల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పాఠశాల కమిటీ అధ్యక్షులు సముద్రాల కోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం ఇమ్మడిశెట్టి వీరా రావు మాట్లాడుతూ చిన్నపిల్లలకు చిన్నతనం నుంచి రామాయణ మహాభారతాలపై అవగాహన కలిగి ఉంటే మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె శేషగిరిరావు,ప్రాంత గో సంరక్షణ ప్రముఖ్ పీ బ్రహ్మోనందరెడ్డి, వివేకానంద విద్యాపీఠం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికైన ముండ్లపాడు వాసి



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 26): మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన చిలకల అమర్నాథ్ రెడ్డి, జిల్లా అండర్ -23 బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఎంపికైన జట్టు విజయవాడలో ఈనెల 28 నుండి జరిగే మొట్టమొదటి అండర్ -23 రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటుందని బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ టి.సుబ్బారావు తెలిపారు.

# పోలీసుల వైఫల్యం వల్లే అంత్యక్రియలు అడ్డుకున్నారు




**- కర్మ క్రియలను అడ్డుకుంటే పోలీసులదే బాధ్యత**

**- రాష్ట్ర ఉద్య యాదవ సంఘం నాయకులు యల్లేష్ యాదవ్**

అగ్ని న్యూస్, దోర్నాల (జనవరి 26): పొదిలి మండలం సల్లూరు గ్రామంలో గురువారం అంత్యక్రియలను అడ్డుకున్న ఘటనను దోర్నాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్య యాదవ సంఘం అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. వెంకటేశ్వర్లు యాదవ్ చనిపోతే, ఆయన అంత్యక్రియలను సల్లూరు గ్రామస్తులు అడ్డుకోవడం చాలా హీనమైన చర్య అని అన్నారు. ఈఘటనను ఖండిస్తున్నామని అన్నారు..పొదిలి సీఐ,ఎస్సై తహసీల్దార్ ల అత్యుత్సాహం వల్ల ఇంత జరిగింది అన్నారు.ఈ ఘటనను దేశవ్యాప్తంగా తీసుకెళ్తామని హెచ్చరించారు. రేపు కర్మ కార్యక్రమాన్ని ఎవరైనా అడ్డుకుంటే సీఐ దే బాధ్యత అని అన్నారు. యాదవులు అంటే సద్ది కట్టుకొని పోతుంటే ఎవ్వరైనా ఆకలితో ఉంటే వారికి ఆ సద్ది ఇచ్చి కడుపు నింపే జాతి అని, శ్రీకృష్ణుడు పుట్టిన జాతి అని అన్నారు.. చనిపోయిన వ్యక్తి వంశస్తులే అక్కడ ఉన్న స్మశానానికి స్థలం ఇస్తే, అదే స్థలంలో అతని అంత్యక్రియలు చేస్తే అడ్డుకుంటారా దీనికి సమాధానం చెప్పాలి అన్నారు.. ఈ ఘటనలో అత్యుత్సాహం ప్రదర్శించిన పొదిలి సీఐ ని డిస్మిస్ చేయాలని,ఎస్సై తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. యాదవులకు జరిగిన ఘటనపై బహుజనవాదంగా బిసి ఎస్టీ,ఎస్సి లు ఆలోచించాలని అన్నారు..యాదవులు అంటే ఒక ఊరిలో ఉన్నవాళ్లు కాదు రాష్ట్రం దేశం మొత్తంలో ఉన్నారని,అవసరం అయితే అఖిలేష్ యాదవ్ దగ్గరకు వెళ్లి కొట్లాడతాం, ఈ సమస్యను ఇంతటితో వదిలి పెట్టము అని అన్నారు. ఈరోజు మాకు జరిగిన సమస్య రేపు మిగితా కులాలకు జరగదని గ్యారెంటీ ఏంటి అనిఅన్నారు..రేపు జరగబోయే దశదిన కర్మ క్రియ కార్యక్రమాన్ని ఎవరు అయిన అడ్డుకుంటే యాదవులు, యాదవ సంఘాలతో కలిసి పోలీసు స్టేషన్,తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఆంగ్ల అధ్యాపకులు రాజకుమార్ కు డాక్టరేట్ ప్రధానం



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 26): అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పని చేస్తున్న రాజకుమార్ కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పి. హెచ్.డి ని ప్రధానం చేసింది. రాజకుమార్ బేస్తవారపేట సి.యన్.యమ్ హైస్కూల్ లో పదవ తరగతి, కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనల మీద హ్యూమానిజం అండ్ సివిలైజేషన్ ఇన్ ది సెలెక్ట్ ప్రొజ్ వర్క్స్ అఫ్ రబీంద్రనాథ్ ఠాగూర్, ఎ కాంటెంపొరరీ పర్స్పెక్టివ్ అనే అంశం ప్రధాన ఇతివృత్తంగా తన పరిశోధన సాగిందని రాజకుమార్ తెలియ చేశారు. అంతరించి పోతున్న మానవతా విలువల్ని, విశ్వ మానవ కుటుంబం యొక్క ఆవశ్యకతను రవీంద్రుడి రచనల ఆధారంగా నేటి ప్రపంచానికి తన పరిశోధన చాటి చెపుతుందని డాక్టర్ రాజకుమార్ తెలియచేసారు. యూనివర్సిటీలోని ఆంగ్ల శాఖలో పనిచేస్తున్న ఆంగ్ల ప్రొఫెసర్ ప్రభాకర్ ఈ పరిశోధనా వ్యాసానికి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. మారుమూల గ్రామం నుండి వెళ్లి ఉన్నత విద్యలో డాక్టరేట్ పొందడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా రాజకుమార్ తెలిపారు.కాగా రాజ్ కుమార్ ని పలువురు సన్నిహితులు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఉత్తమ తహశీల్దారు గా ప్రశంశా పత్రం అందుకున్న తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 26):

గిద్దలూరు మండల తహశీల్దార్ యం ఆంజనేయ రెడ్డి కి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి భాస్కర రావు కి ఉత్తమ అధికారులు గా గుర్తింపు వచ్చింది. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో వారు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేయడం వల్ల గుర్తింపు వచ్చింది అని, తన కార్యాలయ సిబ్బంది సహకారంతో మరింత నిజాయితీగా సేవలు అందించేందుకు కృషి చేస్తాన ని చెప్పారు.

## ఉత్తమ డిఎల్పీఓ గా భాగ్యవతి



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 26):

మార్కాపురం డివిజన్ పంచాయతీ అధికారి వై.భాగ్యవతి ఉత్తమ అధికారి గా ప్రశంశా పత్రం అందుకున్నారు. మార్కాపురంమండల పరిషత్ పరిపాలన అధికారి గా, ఇన్చార్జి డీఎల్పీఓ గా వై భాగ్యవతి సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, మండల పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు సిబ్బంది వారిని అభినందించారు.

## ఉత్తమ డిఎల్డీఓ గా శ్రీనివాస్ రెడ్డి



అగ్ని న్యూస్ మార్కాపురం/కనిగిరి (జనవరి 26):

ఒంగోలు కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కనిగిరి డిఎల్డిఓ కే శ్రీనివాసరెడ్డి ఉత్తమ అధికారి గా ప్రశంశా పత్రం అందుకున్నారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలో ని అన్ని మండలాలల్ లో ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ అభివృద్ధి జరిగేలా కృషిచేసిన ఆయన సేవలను గుర్తించి కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం ఇన్చార్జి డిఎల్డీఓ గా పనిచేస్తున్నారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న కనిగిరి డిఎల్డిఓ కే శ్రీనివాసరెడ్డి కి కనిగిరి డివిజన్మార్కాపురం డివిజన్ పరిధిలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.



## అనాథ మహిళలకు ఆశ్రయం కల్పించిన రూరల్ ఎస్సై అంకమ్మ రావు

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 26): మండలంలోని దరిమడుగు బస్టాండ్ వద్ద ఉన్న అనాథ మహిళలకు రూరల్ ఎస్సై అంకమ్మ రావు ఆశ్రయం కల్పించారు. కొంత నగదు అందజేసి దగ్గరుండి కనిగిరి ఆశ్రమానికి పంపించారు. ఎస్ఐ చర్యల పట్ల జనం హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## విదేశీ మద్యం విక్రేత అరెస్టు



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 26): మార్కాపురం పట్టణంలో అక్రమంగా విదేశీ, డిఫెన్స్ , తెలంగాణా, పాండిచ్చేరిలకు చెందిన మద్యాన్ని విక్రయిస్తున్న పెరుమాళ్ల సుబ్రమణ్యం అనే వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి వివిధ రకాల 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఉత్తమ సేవలకు ప్రశంస పురస్కారం





(అగ్ని న్యూస్ డెస్క్, ప్రకాశం జిల్లా)

జిల్లాలో పలు కార్యాలయాలలో వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు వారు అందించిన ఉత్తమ సేవలను గుర్తించి ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా,ఎస్పీ ఏ ఆర్ దామోదర్ లు అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఉత్తమ అధికారులుగా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు లు అవార్డు అందుకున్నారు.విశిష్టమైన సేవలకు గుర్తింపుగా వీరికి ప్రశంశా పత్రాలు అందజేశారు వీరిని మార్కాపురం మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులుకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని తెలిపారు.

కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ సూపర్వైజర్ గా ఐసిడిఎస్ అధికారిని బుజ్జి అవార్డు అందుకున్నారు.





76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో జరిగిన వేడుకల్లో మార్కాపురం మండలం రాయవరం పంచాయతీ సెక్రెటరీ మోహన్ రావు ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా కలెక్టర్ తమిమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

మార్కాపురం పట్టణం లో వెలుగు క్రాంతి కార్యాలయంలో ఏ పి యం గా విధులు నిర్వహిస్తున్న దుగ్గెం పిచ్చయ్య కు గణతంత్ర దినోత్సవం సందర్బంగా డి ఆర్ డి ఏ రవి కుమార్ చేతులు మీదుగా ఉత్తమ ఏపీయం గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.





ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న గోపాలుని లక్ష్మీ ప్రసాద్

యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గోపాలుని లక్ష్మీ ప్రసాద్ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఒంగోలులో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఉత్తమ సీఐ అవార్డు అందుకున్న సిహెచ్ ప్రభాకర్ రావు

యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సిహెచ్ ప్రభాకర్ రావు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.ఒంగోలులో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ల సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.





రాచర్ల ఎస్సై కోటేశ్వరరావుకు ఉత్తమ పురస్కారం

రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ పురస్కార ప్రశంస పత్రాన్ని ఎస్ఐ కోటేశ్వరరావుకు జిల్లా ఎస్పీ దామోదర్ అందించారు. విధి నిర్వహణలో అంకితభావం కొనసాగిస్తూనే ఉండాలని ఎస్పీ దామోదర్ ఎస్సై కోటేశ్వరరావుకు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న గిద్దలూరు పిఆర్ డిఈ సుబ్బారెడ్డి

గణతంత్ర దినోత్సవం సందర్బంగా ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డుల్లో జిల్లాలో గిద్దలూరు పంచాయతీ రాజ్ డీఈ నారపురెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం ఉదయం ఒంగోలు జిల్లా పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్బంగా వారికి ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియచేశారు.





ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఉత్తమ సేవలకు గుర్తింపు




- పోలీసు సిబ్బంది కి.. సివిలియన్ గా కృష్ణారావు కు






అగ్ని న్యూస్, మార్కాపురం(జనవరి 26) : మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బంది కి వారు అందించిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగులు గా గుర్తింపు వచ్చింది. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ షరీఫ్, ఆంజనేయులు, హెూం గార్డ్ లక్ష్మణ్ లు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు స్వీకరించారు. అలాగే సాధారణ పౌరుడు గా, పోలీసు విధులకు సహకరిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావుకు ఉత్తమ పౌరునిగా ప్రశంసా పత్రం లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేసింది. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ ల చేతుల మీదుగా కృష్ణారావు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో తాను చేసిన సేవలను గుర్తించి, తనను ప్రశంసా పత్రంతో అభినందించిన జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత సమయం కేటాయించి ప్రజలకు సేవ చేసేందుకు ముందు ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కాగా బీజేపీ నాయకులు కృష్ణారావు కు ఉత్తమ సేవా ప్రశంశా పత్రం రావడం పట్ల ఆయన మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాలల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 26):మార్కాపురం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓం సాయి వికాస్ విద్యానికేతన్ లో 100 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారావు, ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి శ్రీనివాస్, ప్రిన్సిపల్ చలమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమలా హైస్కూల్లో లో..,

పట్టణంలోని కమల కాన్సెప్ట్ స్కూల్, హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్లహాసంగా నిర్వహించారు. విద్యార్థులు పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రిన్సిపల్ పుల్లయ్య గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెనుగొండ పవన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాసవి విద్యానికేతన్ లో...

పట్టణంలోని వాసవి విద్యానికేతన్ లో పాఠశాల ప్రిన్సిపల్ కందెపు రంగయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రంగయ్య గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కందెపు రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 26):గిద్దలూరు లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు లోని 1,2 వ వార్డులలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్, నాయకులు దుత్త బాల ఈశ్వరయ్య లు ప్రసంగించారు. టైలర్ శ్రీనివాసులు, అరగుండు భాష సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో..,

స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు జాతీయ పతాకాలతో, దేశభక్తి గీతాలతో, స్వాతంత్రోద్యమ ఘట్టాలతో ఆలపించిన గీతాలు, నిర్వహించిన నృత్య ప్రదర్శన, విన్యాసాలు ప్రతి ఒక్కరి హృదయాలను ఆకట్టుకున్నాయి.గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో రాణించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ను పాఠశాల కరెస్పాండంట్ డా.జె.వి.నారాయణ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుకు ప్రతి ఒక్కరు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మణి చైతన్య, ప్రిన్సిపాల్ శ్వేతా ప్రియదర్శిని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాజీ సైనికుల ఆధ్వర్యంలో...

పట్టణములో పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న మాజీ సైనికుల కార్యాలయంలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అపి సెట్టి ఉదయ్ శంకర్,కొప్పుల నరసింహులు, బీజేపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ దేశ రక్షణలో ముఖ్య పాత్ర పోషించడం చాల సంతోషం, అంతే కాకుండా ఈ ప్రాంతము నుండి సుమారు 36.000 వేల మంది సైనికులు గా ఉండడం గర్వకారణం అని కావున ప్రతి పౌరుడు బాధ్యతతో దేశం పట్ల అంకిత భావం తో మెలగాలని కోరడం జరిగింది. ప్రతి పౌరుడు దేశ సేవకు మారు పేరు అయిన సైనికులను గౌరవించాలని కోరారు.



గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో..,

పిఆర్ కాలనీ లో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో జాతీయ జెండాను ప్రిన్సిపాల్, వార్డెన్ కే. రామా నాయక్, గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ తో కలిసి ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. లు కావడి. వెంకటేశ్వర్లు, జింకా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.అనంతరం పి.ఆర్. కాలనీ నుండి గాంధీ బొమ్మ వరకు ర్యాలీగా బయలుదేరి వచ్చి అక్కడ గణతంత్ర వేడుకల్లో భాగంగా గాంధీ బొమ్మ వద్ద విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలందరినీ ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.




## పోలీసు స్టేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ లో తన సిబ్బంది మరియు స్థానిక పాటశాల విద్యార్థులతో కలిసి ఎస్ఐ అనిల్ కుమార్ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసి, వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి 26): మండలములో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు మువ్వన్నెల జెండా ను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ యూ విజయ భాస్కర్,పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ బి బ్రాహ్మనాయుడుఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, అగ్రికల్చర్ కార్యాలయంలోఏ ఓ వెంకటేశ్వర్లు,తర్లుపాడు సచివాలయం లో ఈపిఓ ఆర్డీ టి సుధాకర్ జెండానుఎగరవేశారు. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు, చైర్మన్ వెన్న రాజారామ్ రెడ్డి ఆధ్వర్యంలో 75 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గణతంత్ర దినోత్సవము గురించి తెలియజేసారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

27 సోమవారం , జనవరి 2025

# మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి 26): స్థానిక పూలసుబ్బయ్య కాలనీలోని మున్సిపల్ ప్రాథమికొన్నత పాఠశాలలో 76 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్. మౌలాలి, పట్టణ సెక్రటరీ కొప్పుల శ్రీనివాసులు, 12,13,15 వ వార్డు ఇంచార్జులు బుల్లెట్ నాగుర్, షేక్ మొహమ్మద్ ఖాసీం, ఓబీనబోయిన రామాంజనేయులు పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి గాంధీ, పొట్టి శ్రీ రాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులలో ఒకరైన ఓబీనబోయిన రామాంజనేయులు విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు రాజ్యాంగం పట్ల, దేశం పట్ల, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిదంగా నేటి ఆధునిక ప్రపంచంలో పోటీని తట్టుకునేలా విద్యార్థులు తయారవ్వాలని, తల్లి తండ్రులు, గురువుల యందు భయ,భక్తులు కలిగి మన ప్రాంతానికి తద్వారా దేశానికీ మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన సాంకృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన విధ్యా ర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. చివరగా చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్లు ఆరవీటి మధు బాబు, తుమ్మెటి బాలకృష్ణ, మరియు 12 వ వార్డు బి బ్లాక్ ఇంచార్జ్ పసుపుల శ్రీనివాస రావు,నందం శేఖర్, నాగూర్, బజాజ్ బాషా, సుబ్బారెడ్డి, నరసింహ, వెంకటరశ్వర్లు, కోటేశ్వరరావు, తదితర తెలుగుదేశం నాయకులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

దరిమడుగు ప్రాథమిక పాఠశాలలో ..,

దరిమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె ఎర్రయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జిపి రామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు రెండు వేల రూపాయల విలువ కలిగిన పెన్నులు,పెన్సిల్లు, జామెంట్రీ బాక్సు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సిద్దయ్య, సభ్యులు, ఉపాధ్యాయులు ఏవి నారాయణరావు, ఏ కవిత, ఎస్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఆధ్వర్యంలో..,

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది ప్రపంచ చరిత్రలో ఒక మైలురాయి అని ప్రజాస్వామ్య విలువలతో పాటు , మానవీయ విలువలు కూడా అందులో ఉన్నాయని తెలిపారు. శాస్త్రీయ అవగాహన ,లౌకికతత్వం,జీవించే హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ ఇవన్నీ ప్రజాస్వామ్య విలువలు మన అందరికీ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించా యన్నారు. అలాంటి అత్యున్నత మైనటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రతి ఒక్కరం ప్రతిజ్ఞ చేయాల్సిన సందర్భం ఏర్పడిందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా కదలాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాదు భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా మనందరం కలిసి ఈ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని అందుకే ప్రజలు తమ విలువలను సైతం నిర్వర్తించాలని అప్పుడే మన దేశం సమన్నత స్థాయిలో నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజినీ, బొంతల కృష్ణ, చిన్నయ్య, మద్దెల లక్ష్మి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, వాసవి ప్రియ సతీష్‌రామకృష్ణ, ప్రవీణ్, కామేశ్వరరావు,డి కాసిం, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న జైలు వార్డెన్ ఉమామహేశ్వర రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం( జనవరి 26):

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ ఏఆర్ దామోదర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని మార్కాపురం సబ్ జైల్ వార్డెన్ గా విధులునిర్వహిస్తున్న ఉమామహేశ్వర రెడ్డి అందుకున్నారు. సబ్ జైల్ లో ఉద్యోగరీత్యా ఉత్తమ సేవలకు గాను ఈ అవార్డు వరించింది. కొసమెరుపు ఏమిటంటే గత సంవత్సరం 2024లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉమామహేశ్వర రెడ్డి అక్కయ్య సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అయినా అరుణకుమారి ఉత్తమ అవార్డును అందుకున్నారు.. ఉత్తమ అవార్డు అందుకున్న ఉమామహేశ్వర రెడ్డిని సబ్ జైలు సిబ్బంది, పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)